

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


# తెలంగాణ జీవగడ్డ

ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక




మోటపలుకుల వెంకట్-తెలంగాణ జీవగడ్డ ఎడిటర్


ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , బుధవారం 28-01-2026 సంపుటి :02 సంచిక : 108 పేజీలు :02 వెల : 3.00





## తెలంగాణ మున్సిపల్
# ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేశారు. ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయని వెల్లడించారు. హైదరాబాద్, జనవరి 27: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి.


2


# కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం లేదు




మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

వరంగల్: వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలంలేదని రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం వర్ధన్నపేట మున్సిపలిటి 10 డివిజన్? మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్ సహా మరో 50మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి దయాకర్?రావు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా కేసిఆర్ వైపు చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండ ప్రజలలో విశ్వాసం కోల్పోతుందన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీఆర్?ఎస్? పార్టీ వైపు చూస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చి రేండేళ్లు గడిచిన్పటికి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలను పట్టించుకోని ఎమ్మెల్యే కేఆర్? నాగరాజు మున్సిపల్? ఎన్నికల ముందు అభివృద్ది పనులకు శంకుస్థాపనలు చేయడం విడ్డరంగా ఉందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెప్పుతారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో చేసిన అభివృద్ది పనులే కనిపిస్తున్నాయి తప్ప కాంగ్రెస్? ప్రభుత్వం చేసిన అభివృద్ది ఒక్కటి లేదని ఎం మోహంతో ఎన్నికల్లో ఓట్లు అడుగుతారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గోధుమల మధు, వర్ధన్నపేట మున్సిపల్? ఎన్నికల ఇంచార్జీ చింతల యాదగిరి, మండల అధ్యక్షడు తూళ్ల కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపిపి అప్పారావు, సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, వార్డుల ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

హైదరాబాద్, జనవరి 27: తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ రావు సిట్ విచారణకు హాజరయ్యారు. మంగళవారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లోని ఏసీపీ కార్యాలయానికి చేరుకున్న సంతోష్ రావు.. సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఫోన్ ట్యాపింగ్? కేసుకు సంబంధించి ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించి, వాంగ్మూలం నమోదు చేయనున్నారు సిట్ అధికారులు.సంతోష్ రావుకు ఇప్పటికే 160 సీఆర్పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్?లకు ఇచ్చిన విధంగానే సంతోష్ రావుకూ నోటీసులు పంపింది సిట్ బృందం. ఎస్ఐబీ చీఫ్‌గా ప్రభాకర్ రావు పదవీ విరమణ పొందిన తర్వాత ఇంటెలిజెన్స్ చీఫ్‌గా కొనసాగించడం ఎవరి నిర్ణయం అనే దానిపై సంతోష్ రావును సిట్ విచారించనున్నట్లు సమాచారం. ప్రభాకర్ రావు ఎస్?ఐబీ చీఫ్, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు సిట్ గుర్తించింది.ఫోన్ ట్యాపింగ్ కోసమే రిటైర్డ్ అయిన తరువాత కూడా ఎస్?ఐబీ చీఫ్, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రభాకర్ రావును ప్రభుత్వం కొనసాగించినట్లు సిట్ అనుమానిస్తోంది. ఈ బాధ్యతలు అప్పగించడంలో నిర్ణయం, ఆదేశాలు ఎవరిచ్చారనే దానిపై సంతోష్ రావును సిట్ ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్‌లో ఆయన కొన్ని నంబర్లను ఎస్?ఐబీకి ఇచ్చి ట్యాప్ చేయించినట్లు ఆరోపణలు ఉన్నాయి.



# బహిరంగంగా వెళ్తే రహస్యం ఎలా అవుతుంది

**మంత్రుల భేటీపై సోషల్ మీడియా
కొన్ని ప్రసార మాధ్యమాల్లో విష ప్రచారం
క్యాబినెట్ అనేది ఒక యూనిట్
పాలనను సమన్వయం చేసుకోవడం మా బాధ్యత
రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తుల మధ్య జరిగే ప్రతి చర్చకు రాజకీయాలను ఆపాదిస్తూ రహస్య భేటీ అంటూ విష ప్రచారం చేయడం తగదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంత్రుల భేటీపై సోషల్ మీడియా, ప్రసార మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన తీవ్రంగా ఖండించారు.


2




# బహిరంగంగా వెళ్తే రహస్యం ఎలా అవుతుంది

**తెలంగాణ జీవగడ్డ, పెద్దపల్లి**

ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తుల మధ్య జరిగే ప్రతి చర్చకు రాజకీయాలను ఆపాదిస్తూ రహస్య భేటీ అంటూ విష ప్రచారం చేయడం తగదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంత్రుల భేటీపై సోషల్ మీడియా, ప్రసార మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన తీవ్రంగా ఖండించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే కొందరు కావాలనే పని గట్టుకొని ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.
ప్రజాస్వామ్యంలో క్యాబినెట్ అనేది ఒక యూనిట్ అని,పాలనాపరమైన అంశాల్లో ఎక్కడా జాప్యం ఏర్పడకుండా ఉండటానికి సీనియర్ మంత్రులుగా తాము చర్చించుకుంటే అందులో తప్పేముందని అది ప్రభుత్వ సమష్టి బాధ్యతని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నివాసంలో భేటీ అయ్యి పాలనాపరమైన అంశాలను చర్చించామని తెలిపారు.లోక్ భవన్ లో ఎట్ హోమ్ కార్యక్రమం ముగిసిన తర్వాత అందరి ముందే తామంతా ఒకే కారులో వెళ్లామని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించామని అన్నారు.ప్రజాస్వామ్యంలో ఎన్నికల సన్నద్ధత అనేది రాజకీయ పార్టీల ప్రాథమిక బాధ్యత. దీనికి కూడా లేనిపోని రంగులు పూయడం సమంజసం కాదు” అని అన్నారు.



నిర్మాణాత్మకమైన విమర్శలను తాము ఎప్పుడూ స్వాగతిస్తామని,కానీ వ్యక్తిత్వ హననానికి, ఊహాజనిత కథనాలకు పాల్పడితే అది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని, రాష్ట్రాభివృద్ధి కోసం భావితరాల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న తమ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేయడం ఇకనైనా మానుకొని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, జనవరి 27: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి.జనవరి 28వ తేదీ నుంచి మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు స్వీకరించనున్నారు. నామినేషన్లు దాఖలు చేయడానికి జనవరి 30 వరకు అవకాశం కల్పించారు. అలాగే 31వ తేదీన నామినేషన్ల స్క్రూటినీ ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3వ తేదీ వరకు అవకాశం ఇచ్చారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్ నిర్వహించి.. 13వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 16వ తేదీన చైర్ పర్సన్స్, మేయర్ల ఎన్నిక ప్రక్రియ చేపడతారు.
రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం 2,996 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా..




8203 పోలింగ్? కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓట్ల కౌంటింగ్ కోసం 136 కౌంటింగ్? కేంద్రాలు ఏర్పాటు చేశారు.
అమల్లోకి ఎన్నికల కోడ్..
మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు సైతం ఎక్కడికక్కడ తనిఖీలు ముమ్మరం చేశారు.మున్సిపల్? ఎన్నికల ముఖ్య తేదీల వివరాలు సంక్షిప్తంగా..జనవరి 28 - నామినేషన్ల స్వీకరణ ప్రారంభంజనవరి 30 - నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరి తేదీజనవరి 31 - నామినేషన్ల స్క్రుటినీఫిబ్రవరి 03 - నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువుఫిబ్రవరి 11 - పోలింగ్?ఫిబ్రవరి 12 - అవసరమైన చోట రీపోలింగ్?ఫిబ్రవరి 13 - ఓట్ల లెక్కింపుఫిబ్రవరి 16 - మున్సిపల్ ఛైర్మన్?, వైస్? ఛైర్మన్? ఎన్నిక ఽ కార్పొరేషన్? మేయర్?, డిప్యూటీ మేయర్? ఎన్నికమున్సిపల్ ఎన్నికల్లో సుమారు 53 లక్షల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# అధిక ఫీజులతో దోచుకుంటున్నారు-అంతా దొంగలే: కోమటిరెడ్డి

తాను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పోరేట్ స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు.నల్లగొండ, జనవరి 27: కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే సదరు స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్గగొండ టౌన్?లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ‘నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తా’..‘నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్?లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతా. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్?లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం.



# మేడారంలో జోరుగా ముందస్తు మొక్కులు




మేడారంలో భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు. జాతర ప్రారంభం రోజైన బుధవారం భక్తులు పెద్దసంఖ్యలో ఉంటారనే భావనతో చాలామంది ముందస్తుగానే మేడారాని చేరుకుని తమతమ మొక్కులతను చెల్లించుకుంటున్నారు. దీంతో మేడారం భక్తజన గూడారంగా మారిపోయింది.

మేడారంలో.. జోరుగా ముందస్తు మొక్కులు

2 లక్షల మందికి పైగా రాక

24 గంటల పాటు కొనసాగుతున్న దర్శనాలు

తాడ్వాయి(ములుగు): మేడారం వనదేవతలు సమ్మక్క-సారలమ్మలను దర్శించుకోవడానికి భక్తులు సోమవారం భారీ సంఖ్యలో తరలివచ్చారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి మహా జాతరకు ముందుగా మొక్కులు చెల్లించుకున్నారు. ఎత్తుబంగారం(బెల్లం), పూలు, పండ్లు, చీరె, సారె, కొబ్బరికాయలు, పసుపు, కుంకుమలు సమర్పించారు. యాట మొక్కులు



చెల్లించుకున్నారు. మేడారం చేరుకున్న భక్తులు ముందుగా జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి, కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించారు.
శివసత్తుల పూనకాలు, డోలు వాయిద్యాలతో వనదేవతల గద్దెలకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ క్రమంలో మేడారం పరిసరాలన్నీ కిటకిటలాడాయి.
సోమవారం 2లక్షల మందికి పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని దేవస్థానం అధికారులు, పోలీసులు అంచనాలు వేశారు.

24 గంటలపాటు దర్శనాలు

మేడారం వనదేవతలను దర్శించుకోవడానికి ముందస్తుగా తరలివస్తున్న భక్తులకు దేవాదాయ శాఖ అధికారులు 24గంటలపాటు సమ్మక్క- సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు దేవతల గద్దెలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకునేలా ఏర్పాట్లు చేశారు. పగలు భక్తుల రద్దీ అధికంగా ఉంటున్న నేపథ్యంలో గద్దెల గేట్లకు తాళాలు వేస్తున్నారు. రాత్రిళ్లు మాత్రం భక్తుల తాకిడి తక్కువగా ఉంటుండడంతో గేట్లు తీసి నేరుగా తల్లుల గద్దెలను దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేశారు.



# అతను నిస్వార్థపరుడు

అభిషేక్ శర్మపై మంజ్రేకర్ ప్రశంసలు అతడు నిస్వార్థ పరుడు అంటూ టీమిండియా యువ హిట్టర్ అభిషేక్ శర్మపై మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ ప్రశంసల వర్షం కురిపించాడు. టీ20లో అభిషేక్ శర్మ రోల్ మోడల్ అంటూ కొనియాడాడు.

స్పోర్ట్స్ డెస్క్: న్యూజిలాండ్?తో ఐదు మ్యాచ్?ల టీ20 సిరీస్?లో భాగంగా ఆదివారం జరిగిన మూడో మ్యాచ్?లో ఇన్?స్టాగ్రామ్?లో ఓ వీడియోను పోస్ట్ చేశాడు. 'అతను అద్భుతమైన ఆటగాడు. అతడి టెక్నిక్?ని చూసి చాలా ఆశ్చర్యం వేసింది. అతడి టెస్ట్ క్రికెట్ టెక్నిక్?ను టీ20 క్రికెట్(ు20 జతీఱఎెవ్) టెక్నిక్?తో పోల్చినప్పుడు చాలా ఆసక్తికరంగా అనిపిస్తుంది. టీ20 క్రికెట్?లో అభిషేక్ శర్మ ఆదర్శమైన ఆటగాడు. ఈ యువ బ్యాటర్? నిస్వార్థంతో ఉండి జట్టు తరపున అద్భుతంగా ఆడుతున్నాడు. మనం



టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ(సూఎష్ట్రఱంష్త్రవని వాష్టుుతీఖ) చెలరేగి ఆడాడు. 154 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అభిషేక్ 28 బంతుల్లో 68 పరుగులు చేసి.. టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్?లో అతను కేవలం 14 బంతుల్లోనే తన అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. టీ20 మ్యాచ్?లో న్యూజిలాండ్?పై అత్యంత వేగంగా అర్ధ సెంచరీ చేసిన ప్లేయర్?గా అభిషేక్ నిలిచాడు. దీంతో అతడిపై టీమిండియా మాజీ స్టార్ల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. 'అతడు నిస్వార్థ పరుడు, పరిపూర్ణమైన ఆటగాడు' అంటూ అభిషేక్ శర్మపై భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకంపొగడ్తల వర్షం కురిపించాడు.

అభిషేక్ శర్మను ప్రశంసిస్తూ మంజ్రేకర్ గమనిస్తే.. టీ20 అంతర్జాతీయ మ్యాచ్?లలో ఎప్పుడూ అతడి స్ట్రైక్ రేట్ 200 కంటే ఎక్కువగా ఉంది' అని తెలిపాడు.'అభిషేక్ శర్మ, తన వ్యక్తిగత స్కోర్ 90 పరుగుల వద్ద ఉన్నా సెంచరీ కోసం ఆలోచించడు. అంతేకాక సెంచరీ కోసం తన వేగాన్ని తగ్గించే వ్యక్తి కాదు. ఔట్ అయ్యే విషయం గురించి పట్టించుకోకుండా.. జట్టు విజయం కోసం మాత్రమే ఆలోచిస్తాడు. ఇది టీ20 క్రికెట్?లో ఆడే ప్లేయర్ కు ఉండాల్సిన గొప్ప లక్షణం. ఇలాంటి బ్యాటర్లు చాలా ప్రమాదకరమైనవారు. అతను ప్రతి బంతిపై ఎక్కువ పరుగులు రాబట్టే వ్యక్తి' అని మంజ్రేకర్(ఞఖఅయిఖఎ మీఖఅయితీవఞఖతీ) ఇన్ స్టాలో రాసుకొచ్చాడు.

# టీ20 ప్రపంచకప్ నుంచి పాక్ తప్పుకుంటే తప్పవీ శిక్షలు!

టీ20 ప్రపంచ కప్ 2026.. పాకిస్తాన్-బంగ్లాదేశ్ నిర్ణయాల వల్ల రోజుకో వివాదం తెరమీదకి వస్తోంది. ఈ టోర్నీలో పాక్ ఆడటంపై వారం రోజుల్లో తుది నిర్ణయం తీసుకుంటామని పీసీబీ చెప్పింది. ఒకవేళ పాక్ ప్రపంచ కప్?ను బహిష్కరిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదు.

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ 2026.. పాకిస్తాన్-బంగ్లాదేశ్ నిర్ణయాల వల్ల రోజుకో వివాదం తెరమీదకి వస్తోంది. భద్రతా కారణాలను సాకుగా చూపుతూ భారత్?లో ప్రపంచ కప్ ఆడబోమంటూ మొండి వైఖరి ప్రదర్శించిన బంగ్లాను ఈ టోర్నీ నుంచే ఐసీసీ తప్పించింది. ప్రత్యామ్నాయంగా స్కాట్లాండ్?ను ప్రకటించింది. అయితే దీనికి నిరసనగా పాకిస్తాన్ కూడా ఈ టోర్నీకి దూరంగా ఉండాలనే ఆలోచనలోనే ఉంది. ఇప్పటికే జట్టును ప్రకటించినప్పటికీ.. తమ ప్రభుత్వ తుది నిర్ణయాన్ని బట్టే వరల్డ్ కప్ ఆడాలా? వద్దా? అనే దానిపై స్పష్టతనిస్తామని పీసీబీ ఛైర్మన్ నఖ్వి చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నఖ్వి.. పాక్ పీఎంతో భేటీ అయ్యాడు.

కాగా పాక్ పీఎం షరీఫ్.. ఈ విషయంపై వారంలోగా తమ తుది నిర్ణయాన్ని వెల్లడిస్తామని చెప్పినట్లు సమాచారం. నఖ్వి వ్యాఖ్యల ప్రకారం ఒకవేళ ప్రభుత్వ అనుమతి లేకపోతే పాక్.. ప్రపంచ కప్ ఆడదు. ఈ విషయంపై ఇప్పటికే ఐసీసీ.. పీసీబీ 34.5 మిలియన్ డాలర్లు (రూ.316 కోట్లు) నిలిపివేసే అవకాశం ఉంది. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో ఉన్న పీసీబీకి ఇది తట్టుకోలేని దెబ్బ. ఐసీసీ మొత్తం ఆదాయంలో దాదాపు 6 శాతం కోల్పోతే బోర్డు కోలుకోవడం అసాధ్యం.

2. ఐసీసీ శిక్షలు

ప్రభుత్వ జోక్యం కారణంగా టోర్నీ నుంచి తప్పుకుంటే.. ఐసీసీ దీనిని రాజకీయ జోక్యంగా పరిగణించే ప్రమాదం ఉంది. అప్పుడు విధించే శిక్షలు చాలా తీవ్రంగా ఉంటాయి. అంతర్జాతీయ క్రికెట్ నుంచి సస్పెన్షన్, ఆసియా కప్ నుంచి బహిష్కరణ, భవిష్యత్తులో పాకిస్తాన్?లో జరిగే టోర్నీల హోస్టింగ్ హక్కుల రద్దు వంటి పలు శిక్షలు అమలవుతాయి. ఇప్పటికే 2028 మహిళల టీ20 ప్రపంచ కప్?న?కు పాకిస్తాన్? ఆతిథ్య హక్కులు పొందింది. కానీ బహిష్కరణ జరిగితే అవి కూడా గాలిలో కలిసిపోతాయి. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్?గా ఉన్నది కూడా నఖ్వినే!

3. పీఎస్ఎల్?కు 'నో ఆబ్జెక్షన్'

పాకిస్తాన్ సూపర్ లీగ్ (ూూూ) అనేది పీసీబీకి ప్రాణం లాంటిది. కానీ అది విదేశీ ఆటగాళ్ల మీదే ఎక్కువగా ఆధారపడి ఉంది. ప్రపంచ కప్?ను బహిష్కరిస్తే ఐసీసీ ఆదేశాలతో ఆస్ట్రేలియా,




హెచ్చరించింది. అయినప్పటికీ పాక్ అదే ధోరణి ప్రదర్శిస్తోంది. వరల్డ్ కప్?లో పాకిస్తాన్ ఆడకపోతే కఠిన పరిస్థితులు ఎదుర్కోక తప్పదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. తాను తీసిన గోతిలో తానే పడి ఆత్మహత్య చేసుకోవడం లాంటిది! పాక్ ఆడకపోతే ఏ ఏ శిక్షలు ఎదుర్కొంటుందంటే..

1. ఐసీసీ ఒప్పందం ఉల్లంఘన

ఐసీసీలోని ప్రతి మెంబర్ బోర్డు ఈ మెగా టోర్నీకి ముందే టోర్నమెంట్ పార్టిసిపేషన్ అగ్రిమెంట్ (ూూూ)పై సంతకం చేస్తుంది. చివరి నిమిషంలో సరైన కారణం లేకుండా వైదొలిగితే ఇది చట్టపరమైన ఉల్లంఘనగా పరిగణిస్తారు. దీని ఫలితంగా పాకిస్తాన్?కు వచ్చే ఐసీసీ వార్షిక ఆదాయ వాటా సుమారు ఇంగ్లండ్ లాంటి బోర్డులు తమ ఆటగాళ్లకు ఎన్వోసీలు ఇవ్వకుండా అడ్డుపడే అవకాశం ఉంది. అలా అయితే ూూూ విలువే పడిపోతుంది.

4) ద్వైపాక్షిక క్రికెట్?పై ప్రభావం

క్రికెట్ ఆర్థిక వ్యవస్థ మొత్తం ద్వైపాక్షిక సిరీస్?లపైనే ఆధారపడి ఉంటుంది. ఐసీసీకి అత్యధిక ఆదాయం తెచ్చే ప్రపంచ కప్?లో ఆడకపోతే పాక్?కు మిగతా బోర్డుల మద్దతు పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంది. భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా లాంటి దేశాలు టూర్లు రద్దు చేస్తే పీసీబీకి స్వతంత్ర ఆదాయం పూర్తిగా క్షీణిస్తుంది.

# సివర్ రికార్డు శతకం

డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్ వరుస ఓటములకు బ్రేక్ పడింది. డబ్ల్యూపీఎల్ ప్లేఆఫ్స్ రేసులో సజీవంగా ఉండాలంటే కచ్చితంగా గెలవాల్సిన వేళ ఆల్‌రౌండ్‌షో కనబర్చింది...వడోదర: డిఫెండింగ్? చాంపియన్? ముంబై ఇండియన్స్? వరుస ఓటములకు బ్రేక్? పడింది. డబ్ల్యూపీఎల్? ప్లేఆఫ్స్? రేసులో సజీవంగా ఉండాలంటే కచ్చితంగా గెలవాల్సిన వేళ ఆల్?రౌండ్?షో కనబర్చింది. టోర్నీ చరిత్రలోనే నాట్? సివర్? బ్రంట్? (57 బంతుల్లో 16 ఫోర్లు, 1 సిక్స్‌తో 100 నాటౌట్) తొలి శతకం సాధించి రికార్డు సృష్టించగా, రాయల్? చాలెంజర్స్? బెంగళూరుపై 15 రన్స్? తేడాతో నెగ్గింది. 2023లో ఆరంభమైన డబ్ల్యూపీఎల్? 82వ మ్యాచ్?లో ఈ సెంచరీ నమోదు కావడం విశేషం. అటు బ్రంట్? కెరీర్?లో కూడా ఇదే తొలి టీ20 శతకం. సోమవారం జరిగిన ఈ మ్యాచ్?లో ముందుగా బ్యాటింగ్?కు దిగిన ముంబై 20 ఓవర్లలో 4 వికెట్లకు 199 పరుగులు చేసింది. మాథ్యూస్? (39 బంతుల్లో 9 ఫోర్లతో 56) వేగంగా ఆడింది. బెల్?కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత భారీ ఛే దనలో బెంగళూరు 20 ఓవర్లలో 9 వికెట్లకు 184 పరుగులు చేసి ఓడింది. రిచా ఘోష్? (50 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 90) ఒంటరి పోరాటం చేయగా డిక్లెర్క్ (28) ఫర్వాలేదనిపించింది. మాథరీ?య?సకు మూడు, షబ్నింకు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్? ఆఫ్? ద మ్యాచ్?గా సివర్? బ్రంట్? నిలిచింది.

వణికించిన రిచా: ముంబై బౌలర్లను ఎదుర్కోవడంలో ఆర్?సీబీ బ్యాటర్లు దారుణంగా తడబడ్డారు. అయితే రిచా మాత్రం భారీ షాట్లతో చివరి వరకు నిలిచి ముంబైని భయపెట్టింది. పేసర్లు మాథ్యూస్, షబ్నింల ధాటికి పవర్?ప్లే ముగిసేలోపే టాప్?-5 బ్యాటర్లంతా పెవిలియన్?కు చేరారు. అప్పటికి స్కోరు కేవలం 35 పరుగులే. ఈ స్థితిలో రిచా ఘోష్?.. డిక్లెర్క్?తో ఆరో వికెట్?కు 42 పరుగులు, అరుంధతి (14)తో కలిసి ఏడో వికెట్?కు 52 రన్స్? అందించింది. ఇక చివరి రెండు ఓవర్లలో 59 రన్స్ కావాల్సిన వేళ రిచా విరుచుకుపడింది. 19వ ఓవర్?లో హ్యాట్రిక్? సిక్సర్లు, శ్రేయాంక (12 నాటౌట్?) రెండు ఫోర్లతో 27 రన్స్? అందాయి. ఇక సమీకరణం ఆరు బంతుల్లో 32 రన్స్?కు మారడంతో సంచలనం చోటుచేసుకుంటుందా.. అనిపించింది. అయితే 4,4,6 బాది ఆఖరి బంతికి అవుటైన రిచా కొద్దిలో శతకాన్ని కోల్పోయింది.సివర్?-మాథ్యూస్? శతక భాగస్వామ్యం: టాస్? ఓడి బ్యాటింగ్?కు దిగిన ముంబై ఇన్నింగ్స్? ఆచితూచి ఆరంభమైంది. ఓపెనర్? సజన (7) మూడో ఓవర్?లోనే వెనుదిరగ్గా.. పవర్?ప్లేలో 38 పరుగులు చేయగలిగింది. కానీ ఆ తర్వాతే ఆర్?సీబీ బౌలర్లకు కష్టాలు ఆరంభమయ్యాయి. సివర్? బ్రంట్? జోరుకు ఓపెనర్? మాథ్యూస్? మెరుపులు జత కలవడంతో స్కోరు ఊపందుకుంది. వీరి ధాటికి పేసర్? లారెన్? బెల్? మినహా అంతా ధారాళంగా పరుగులిచ్చుకున్నారు. వరుస ఓవర్లలో బౌండరీలు బాదేస్తూ రన్?రేట్?ను అమాంతం పెంచేశారు. ఇదే క్రమంలో సివర్? 32 బంతుల్లో, మాథ్యూస్? 34 బంతుల్లో తమ అర్ధసెంచరీలను కూడా పూర్తి చేశారు. 15వ ఓవర్?లో మాథరీ?య?సను బెల్? అవుట్? చేయడంతో రెండో వికెట్?కు 131 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. డెత్? ఓవర్లలో కాస్త జోరు తగ్గి హర్మన్? (20), అమన్? (4) వరుస ఓవర్లలో వెనుదిరిగారు. అయితే ఆఖరి ఓవర్?లో సింగిల్?తో సివర్? 57 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకుంది.



# కేవలం 99 రూపాయలకే సినిమా




కోట్ల రూపాయిలు బడ్జెట్ రికవరీ చేసుకోవాలంటే రేట్లు పెంచాల్సిందే.. రెండు, మూడు వారాల్లో అంతా వెనక్కి తెచ్చేకోవాల్సిందే.కోట్ల రూపాయిలు బడ్జెట్ రికవరీ చేసుకోవాలంటే రేట్లు పెంచాల్సిందే.. రెండు, మూడు వారాల్లో అంతా వెనక్కి తెచ్చేకోవాల్సిందే. ఇది ఇప్పుడు ప్రొడ్యూసర్ల ప్రయాస.. కానీ ఆ ప్రొడ్యూసర్ మాత్రం.. ఊహించని నిర్ణయం తీసుకున్నాడు. రికార్డులు కాదు.. ఆడియెన్స్ ను థియేటర్ కు తీసుకురావడమే టార్గెట్ గా ఊహించని అడుగు వేశాడు.డైరెక్టర్ నుంచి హీరోగా మారిన తరుణ్ భాస్కర్, అందాల భామ ఈషా రెబ్బాతో జంటగా నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః . ఈ మూవీ జనవరి 30న థియేటర్లలో రిలీజ్ అవుతోంది. మళయాళ హిట్ 'జయ జయ జయ జయ హే' రీమేక్?గా వచ్చే ఈ సినిమాను ఏఆర్ సజీవ్ డైరెక్ట్ చేశాడు. భార్యాభర్తల మధ్య గొడవలు, ఫ్యామిలీ ఇష్యూస్?ను హాస్యం, ఎమోషన్?తో మిక్స్ చేసి ఫ్యామిలీ ఆడియన్స్?కు పర్ఫెక్ట్?గా తీర్చిదిద్దారు. ప్రమోషన్స్, ట్రైలర్?తో ఇప్పటికే మంచి బజ్ వచ్చింది. అయితే తాజాగా ఈ సినిమాని వీలైనంత మందికి రీచ్ చేసేందుకు సాహసమైన నిర్ణయం తీసుకున్నారు మేకర్స్. ఓం శాంతి శాంతి శాంతిః' సినిమా టికెట్ రేట్ల విషయంలో ఆసక్తికర ప్రయత్నం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.99 మాత్రమే, మల్టీప్లెక్స్?లలో రూ.150కి ఫిక్స్ చేశారు మేకర్స్. ప్రస్తుతం కొత్త సినిమా వస్తోందంటే చాలు టికెట్లు భారీగా పెంచుతున్న నేపథ్యంలో ఈ తక్కువ రేట్ల నిర్ణయం ప్రశంసలు అందుకుంటోంది. అందరూ థియేటర్?కి వచ్చి ఎంజాయ్ చేసేలా ఈ స్టెప్ తీసుకున్నారని చాలా మంది అంటున్నారు.మరో వైపు ఈ మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్?లోఇప్పటికే కావాల్సినంత బజ్ వచ్చేసింది. తరుణ్ భాస్కర్ చేసిన కామెంట్స్ చర్చనీయాంశం అయ్యాయి. ఈషాపై తన అభిమానాన్ని ఓపెన్?గా చెప్పాడు. మళయాళ వెర్షన్?తో పోలిస్తే తెలుగు వెర్షన్?లో క్లైమాక్స్?ను మార్చామని.. తనకు పర్సనల్?గా నచ్చకపోయినా డైరెక్టర్ విజన్?కు గౌరవం ఇచ్చి నటించానని తెలిపారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు కూడా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. మొత్తానికి 'ఓం శాంతి శాంతి శాంతిః'. గట్టి విజయమే సాధిస్తుందని అంతా అనుకుంటున్నారు.

# ఆ ఇద్దరికీ లిట్మస్ టెస్టేనా




విశ్వక్ సేన్, అనుదీప్ కాంబోలో రూపుదిద్దుకుంటున్న 'ఫంకీ' మూవీ ఫిబ్రవరి 13న వస్తోంది. అదే రోజు రావాల్సిన 'స్వయంభూ' సినిమా వాయిదా పడటం 'ఫంకీ'కి కలిసొస్తుందని ట్రేడ్ సర్కిల్స్ చెబుతున్నాయి. మాస్ కా దాస్ విశ్వక్ సేన్, కామెడీ చిత్రాల దర్శకుడు అనుదీప్ ఇద్దరి కెరీర్ ఇప్పుడు డౌన్ ఫాల్ లో ఉంది. విశ్వక్ సేన్ ఈ మధ్య కాలంలో నటించిన ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో విజయాన్ని సాధించలేదు. పైగా అతనికి యాటిట్యూడ్ అనే ముద్ర కూడా పడిపోయింది. నిజానికి విశ్వక్ సేన్ డౌన్ టు ఎర్త్ ఉండే నటుడు. కానీ కొన్ని వేదికలపై మనసులోని మాటను ఎలాంటి ఫిల్టర్స్ లేకుండా బయటకు చెప్పేస్తుంటాడు. అది అతన్ని సమస్యల్లోకి నెట్టేస్తుంటుంది. గత యేడాది అతను నటించిన 'లైలా' మూవీ దారుణమైన పరాజయాన్ని చవిచూసింది. దాంతో ఖంగుతిన్న విశ్వక్ ఇకపై ఇలాంటి డబుల్ మీనింగ్ డైలాగ్స్ ఉండే మూవీస్ తాను చేయనని, ఈ సినిమా చేసి చాలా తప్పు చేశానని అంగీకరించాడు. ఆ తర్వాత అతను నటిస్తున్న సినిమా 'ఫంకీ'నే కావడంతో అందరూ దీనిపై దృష్టి పెట్టారు.

అనుదీప్ కె.వి. 'పిట్టగోడ'తో దర్శకుడిగా మారాడు. ఆ తర్వాత అతను తెరకెక్కించిన 'జాతిరత్నాలు' మూవీ సూపర్ డూపర్ హిట్ అయ్యింది. కానీ దాని తర్వాత శివ కార్తికేయన్ తో తీసిన 'ప్రిన్స్' మూవీ పరాజయం పాలైంది. దాంతో ఇప్పుడు 'ఫంకీ' సినిమా అనుదీప్ కు లిట్మస్ టెస్ట్ గా మారిపోయింది. ఈ మూవీ ఫలితంపై అతని కెరీర్ ఆధారపడినట్టు అయ్యింది. చాలా ముందుగానే 'ఫంకీ' సినిమాను ఫిబ్రవరి 13న విడుదల చేస్తున్నట్టు సితార ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ అధినేత సూర్యదేవర నాగవంశీ తెలిపారు.

నిఖిల్ నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'స్వయంభూ' సైతం ఫిబ్రవరి 13న విడుదల అవుతున్నట్టు దాని దర్శక నిర్మాతలు గతంలోనే ప్రకటించారు. కానీ ఇటీవల ఈ సినిమాను ఏప్రిల్ 10వ తేదీకి వాయిదా వేస్తున్నామని వారు తెలిపారు. సో... ఇప్పుడు వాలెంటైన్స్ డే బరి నుండి 'స్వయంభూ' తప్పుకున్నట్టు అయ్యింది. ఫిబ్రవరి 13వ తేదీ 'నిలవే' మూవీతో పాటు, విజయ్ ఆంటోని నిర్మిస్తున్న 'బూకీ' తెలుగులో రాబోతోంది. అలానే 14వ తేదీ అర్జున్ సర్జా డైరెక్ట్ చేసిన 'సీతాపయనం'తో పాటు సంతోష్? శోభన్ హీరోగా నటించిన 'కపుల్ ఫ్రెండ్లీ' విడుదల కాబోతోంది. ఇక వాలెంటైన్స్ డే కానుకగా వస్తున్న వాటిల్లో క్రేజీ ప్రాజెక్ట్ అంటే విశ్వక్ సేన్, అనుదీప్ చేస్తున్న 'ఫంకీ' నే! మరి ఈ సినిమా ఏ మేరకు విజయం సాధిస్తుందో చూడాలి.






# అనసూయ కారణజన్మురాలు




**ఆమెకు గుడి కడతా**

యాంకర్ అనసూయ భరద్వాజ్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. గత కొన్నిరోజులుగా సోషల్ మీడియాలో అనసూయ పేరు మారు మ్రోగుతోన్నవిషయం తెల్సిందే.యాంకర్ అనసూయ భరద్వాజ్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. గత కొన్నిరోజులుగా సోషల్ మీడియాలో అనసూయ పేరు మారు మ్రోగుతోన్న విషయం తెల్సిందే. నటుడు శివాజీ ఆడవారి దుస్తులపై చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో పెద్ద దుమారాన్నే రేపాయి. ఇక ఆ వివాదంలో అనసూయ సైతం తన అభిప్రాయాన్ని తెలియజేసి విమర్శలను ఎదుర్కొంటోంది. ఇప్పుడిప్పుడే ఈ వివాదం సద్దుమణుగుతున్న సమయంలో అనసూయ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మురళీ శర్మ చేసిన వ్యాఖ్యలు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.అనసూయ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మురళీ శర్మ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. హీరోయిన్స్ ఖుష్బూ, సమంత, నమితకు కట్టినట్లు అనసూయకు కూడా గుడి కడతానని చెప్పి షాక్ ఇచ్చాడు. అనసూయ అనుమతి తీసుకొని మరీ ఈ గుడిని కట్టిస్తామని, దానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించాలని కోరాడు. అంతేకాకుండా ఆ గుడికి పూజారులు ఎవరూ ఉండాల్సిన అవసరం లేదని, ప్రేమతో అక్కడ ఒక గులాబీ పువ్వు పెట్టినా చాలు అని తెలిపాడు.అనసూయ కారణజన్మురాలు.. ఆమె గురించి తెలుసుకుంటే ఎవరైనా అభిమానులు అవుతారు. అనసూయకు లక్షల్లో అభిమానులు ఉన్నారు. ఆమె ఏం చెప్తే మేము అది చేస్తాం. ఏ విషయంలో అయినా ఆమెకు సపోర్ట్ ఇస్తాం. అనసూయ ఐడియాలజీ నాకు నచ్చుతుంది. ఆమె ఒప్పుకుంటే అభిమానులందరం కలిసి గుడి కడతాం. త్వరలోనే అభిమానులందరూ ఒక నిర్ణయానికి వచ్చి ఎక్కడ గుడి నిర్మిస్తే బాగుంటుందో నిర్ణయిస్తాం' అని చెప్పాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

